



# కాంగ్రెస్ వస్తే కమీషన్ల రాజ్యమే



పార్టీలో చేరినవారికి కండువా కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్



వెల్గటూర్: కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న కొప్పుల ఈశ్వర్

- బీఆర్ఎస్ ఇంటి వద్దకే పథకాలు అందించింది
- ప్రజలు విజ్ఞతగా ఆలోచించి ఓటు వేయండి
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, నవంబర్ 8: తెలంగాణలో కాంగ్రెస్ పారీట అధికారంలోకి వస్తే కమీషన్ల రాజ్యమేలుతుందని, పథకాలు కావాలంటే ఆ పార్టీ నాయకులకు పైసలు ఇవ్వాల్సిందేనని, ప్రజలు విజ్ఞతగా ఆలోచించి ఇంటి వద్దకే పథకాలను అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి ఈశ్వర్ సమక్షంలో బుధవారం దాదాపు 300 మంది పార్టీలో చేరారు. ధర్మపురి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎర్నం అనిల్, కొదురుపాక శ్రీనివాస్, ఆవునూరి తిరుపతి, మ్యాకల హరీశ్, స్వామి ఆధ్వర్యంలో 50 మంది మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే పట్టణంలోని 15వ వార్డుకు చెందిన వివిధ పార్టీలకు చెంది న దళిత యువకులు దాదాపు 100 మంది, పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో దాదాపు 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ వచ్చాక జరిగిన అభివృద్ధి, గతంలో కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను ప్రజలకు వివరించాలన్నారు. ఏడు దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఇక్కడ నాయకులు తదితరులున్నారు..



పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంజిరెడ్డి

కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడి చేరిక

పెగడపల్లి, నవంబర్ 8: రాంభద్రునిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు చిలుక అంజిరెడ్డి మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో అంజిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరగా, మంత్రి ఈశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోరుకంటి రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ మందపల్లి అంజయ్య, పార్టీ గ్రామాధ్యక్షుడు బొల్లవేని మల్లేశం, నాయకులు పల్లె మల్లారెడ్డి, నెత్తట్ల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ముత్తునూర్, కిషన్‌రావుపేట, ముక్కట్రావుపేట గ్రామాల నుంచి

వెల్గటూర్, నవంబర్ 8: ముత్తునూర్, కిషన్‌రావుపేట, ముక్కట్రావుపేట గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సూమారు 200 మంది ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బుధవారం కప్పరావుపేటలో పార్టీలో చేరారు. వారికి కొప్పుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరని, అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ఎస్సే రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీలో చేరిన భీష్మ యూత్ అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, వంచర్ల శ్రీనివాస్, గుమ్ముల మహేశ్, బోరె ప్రశాంత్, మహేశ్ ఇతర నాయకులు చేరారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రాంచందర్‌గౌడ్, అనుమల తిరుపతి, గ్రామాధ్యక్షుడు అనుమల రాయమల్లు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గండ్ర సుధీర్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు బిడారి తిరుపతి, తిరుమలాచారి, సర్పంచులు బోడకుంటి రమేశ్, బాలసాని రవి, లక్ష్మణ్, కొత్త హరీశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కొప్పులపై వెల్లువెత్తుతున్న అభిమానం



ధర్మారం: ఖిలావనపర్తిలో ప్రచారం చేస్తున్న దివ్యాంగులు



వెల్గటూర్ : ముక్కట్రావుపేటలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

- ఈశ్వర్ గెలుపునకు వివిధ వర్గాల స్వచ్ఛందంగా ప్రచారం
- కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం



గొల్లపల్లి : ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్గటూర్, నవంబర్ 8: ముక్కట్రావుపేటలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వాహించారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు కూస మధుకర్, సర్పంచ్ ఆగండ్ల తిరుపతి, ఉప సర్పంచ్ కరిడె మల్లవ్వ, ప్రధాన కార్యదర్శి కరిడె శేఖర్, నాయకులు కూస మహేశ్, కొప్పుల రాజారావు, కొప్పుల రత్నం, మల్యాల భీమయ్య, కొప్పుల విజ య్, కూస తిరుపతి, బండారి బొందయ్య, బెత్తపు వినయ్, వరం, దావుల తిరుపతి, అంజి, రాజేశ్వరి ఉన్నారు.

గొల్లపల్లి, నవంబర్ 8: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్యం, ప్యాక్స్ అధ్యక్షుడు రాజసుమన్‌రావు, మార్కెట్ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ లింగా రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, పట్టణాధ్యక్షుడు జలంధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు లింగారెడ్డి, నారాయణ రెడ్డి, మండల కో ఆర్డినేటర్ గంగాధర్, నాయకులు వీరస్వామి, అశోక్ రావు, లింగారెడ్డి, మల్లారెడ్డి, రమేశ్, వెంకటేశ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

ధర్మారం, నవంబర్ 8: ఖిలావనపర్తి గ్రామంలో దివ్యాంగుల మండలాధ్యక్షుడు రాచమల్ల సత్యం ఆధ్వర్యంలో దివ్యాంగులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. గోపాల్‌రావుపేట గ్రామంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు. కానంపల్లిలో మాలల ఐక్యవేదిక మండలాధ్యక్షుడు బొడ్డు రాములు ఆధ్వర్యంలో, బొట్లవనపర్తిలో సర్పంచ్ రెడ్డ పాక ప్రమీల శ్రీనివాస్ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు.



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

# అన్నివర్గాల సంక్షేమానికి కృషి

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- వెల్గటూర్ ఉమ్మడి మండల భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం

వెల్గటూర్, నవంబర్ 8: సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటారని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. బుధవారం ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో గల ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వెల్గటూర్ ఉమ్మడి మండల భవన నిర్మాణ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ధర్మపురి నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులందరికీ తన ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ఇన్సూరెన్స్ చేయించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతు ఇస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎనగందులు గంగయ్య, ఉపాధ్యక్షుడు రాములు, వెల్గటూర్, ఎండపల్లి మండల అద్యక్షులు తరాల్ల చంద్రయ్య, నర్సయ్య, ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, రాజారాంపల్లి ఎంపీటీసీ గాజుల మల్లేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింహాచలం జగన్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, సిగిరి ఆనంద్, ఆరెల్లి మహేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ శ్రేణులకు మంత్రి అభినందన

ధర్మారం, నవంబర్ 8: మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను అటుగా వెళ్తున్న మంత్రి ఈశ్వర్ వారిని చూసి కారు ఆపి అభినందించారు. ధర్మారం జీపీ పరిధిలోని జక్కన్నపల్లి గ్రామ ఒకటో వార్డులో సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావుతో పాటు పలువురు నాయకులు కలిసి కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటా ప్రచా రం చేశారు. ఈక్రమంలో ధర్మపురి వైపు వెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఈశ్వర్ ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలను చూసి ఆగారు. ఉదయం పూటనే ఇంటింటా ప్రచారం చేయడం అభినందనీయమని వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి ప్రచారాన్ని ఉధృతం చేసి మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. కాగా తర్వాత మంత్రి ఈశ్వర్ కూతురు నందిని వారితో కలిసి కొంతసేపు ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ తుమ్మల రాంబాబు, ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు బాస తిరుపతి రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు దేవి లావణ్య, నాయకులు కాంపెల్లి చంద్ర శేఖర్, దేవి వంశీ కృష్ణ, ఎండీ అజాం బాబా, దేవి రాజారాం, రాగుల చిన్న మల్లేశం, దేవి రాజేందర్, దేవి అజయ్, గోగు దేవేందర్, గంధం తిరుపతి, నార ప్రేమ్ సాగర్, బొల్లి శశిధర్, సుంచు మల్లేశం, అర్థవెల్లి రాము, చిదుగు సంపత్, కాంపల్లి చందు, ఎండీ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్ కంటి చికిత్సకు మంత్రి కొప్పుల భరోసా

ధర్మారం, నవంబర్ 8: ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించే మంత్రి కొప్పుల ఈశ్వర్ మరోసారి ఔదార్యాన్ని చూపారు. నిరుపేద ఆటోడ్రైవర్ కంటి చికిత్సకు భరోసా ఇచ్చారు. బొట్లవనపర్తికి చెందిన గంగారపు తిరుపతి అనే ఆటోడ్రైవర్ తన తల్లి కొమురమ్మ, భార్య ఊర్మిళ, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కల్లెపల్లి లింగయ్యతో కలిసి బుధవారం ఖిలావనపర్తికి వచ్చిన మంత్రిని కలిశారు. 'తనకు ఆకస్మాత్తుగా కంటి చూపు పోయిందని. నిరుపేదనైనా తాను చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నానని కొప్పుల దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంటనే స్పందించారు. తిరుపతితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్షణమే హైదరాబాద్‌లోని కంటి దవాఖానలో చికిత్స చేయిస్తానని హామీ ఇచ్చారు.

### అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

దొంగతుర్తికి చెందిన ఓ నిరుపేద వృద్ధురాలి అంత్యక్రియలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆర్థిక సాయం చేశారు. మంగళవారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత బండి శ్రీకాంత్ గౌడ్ నానమ్మ మల్లమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న మంత్రి ఫోన్‌చేసి శ్రీకాంత్‌ను పరామర్శించారు. దహన సంస్కారాల కోసం ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తక్షణ సహాయంగా రూ.10 వేలు పంపించారు.